# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

అనునిత్యం ప్రజల పక్షం

TELTEL12273

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న

తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో

పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన యువతి యువకులు కావలెను. సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209



వరంగల్ సంపుటి : 2 సంచిక : 273 మంగళవారం 25- 02 - 2025 పేజీలు : 08 వెల : 5 www.telanganamuchatlu.in




# రైతులకు గుడ్‌న్యూస్..

## పీఎం కిసాన్ 19వ విడత విడుదల చేసిన ప్రధాని మోదీ!

ఎంతగానో ఎదురు చూస్తున్న సమయం రైతులకు రానే వచ్చింది. కేంద్ర ప్రభుత్వం రైతులకు అందించే పీఎం కిసాన్ నిధులు విడుదలయ్యాయి. ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం నిధులను మంజూరు చేశారు. ఈ పథకం కింద 19వ విడత పీఎం కిసాన్ నిధులను మోడీ బీహార్‌లోని భాగల్‌పుర్‌లో జరిగిన కార్యక్రమంలో విడుదల చేశారు. తాజాగా విడుదల చేసిన రూ.22వేల కోట్లతో 9.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. ఈ పథకం కింద రైతులు ఏడాదికి రూ.6000 చొప్పున అందుకుంటున్నారు. ఈ మొత్తం ఒకేసారి కాకుండా మూడు సామాన వాయిదాలలో రూ.2000 చొప్పున రైతుల ఖాతాలో జమ చేస్తోంది కేంద్రం. ఈ పీఎం కిసాన్ 2019 ఫిబ్రవరి 24న ప్రారంభించింది. ఇప్పటివరకు 11 కోట్లమంది రైతులకు 18 వాయిదాల్లో రూ.3.46లక్షల కోట్లు అందజేసింది.

# సొల్లు మాటలు వద్దు

## ఆధారాలతో చూపించండి...



నిజామాబాద్, ఫిబ్రవరి 24: నిజామాబాద్ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ప్రభుత్వానికి, పట్టభద్రులకు మధ్య వారధిగా ఉంటారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని బలహీన పర్చే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌ను ప్రజలు తిరస్కరిస్తే కేసీఆర్ఫా మ్ హౌస్‌లో పడుకున్నారని.. బీఆర్ఎస్ నాయకులు ఏ అభ్యర్థికి ఓటు వేయాలని చెబుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌ను గెలిపించవద్దని ప్రచారం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి నిలబడని బీఆర్ఎస్ రాజకీయ పార్టీఏ కాదన్నారు. పోటీకి నిలబడని వారు కాంగ్రెస్‌ను ఎలా ప్రశ్నిస్తారని నిలదీశారు. తమకు పరిపాలించే అవకాశం తక్కువగా వచ్చిందని.. అయినా 55,163 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పుకొచ్చారు.స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నిజామాబాద్‌కు చెందిన బాక్సర్ నిఖత్ జరీన్‌కు గ్రూప్ వన్ పోస్టు ఇచ్చామన్నారు. వరంగల్‌కు చెందిన దీప్తికి గ్రూప్ 2 ఉద్యోగం ఇచ్చినట్లు చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులను ముప్పుతిప్పలు పెట్టారని.. పదేళ్ల పాటు కోచింగ్ సెంటర్ల చుట్టూ తిప్పారని విమర్శించారు. "నేను చెప్పింది నిజమైతేనే మాకు ఓటు వేయండి" అని కోరారు. నిజామాబాద్ రైతులు పంజాబ్ రైతులతో పోటీపడి పంటలు పండిస్తారన్నారు. రైతు రుణమాఫీ చేశామని.. రైతు భరోసా ఇచ్చామని తెలిపారు. కేసీఆర్ సర్కారు చేసిన అప్పుకు ఇంత వరకు 75 వేల కోట్ల వడ్డీ కట్టామన్నారు. తాను సీఎం అయ్యాక ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతీనెల ఒకటో తేదీన జీతం ఇస్తున్నామన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ 8 వేల కోట్లు బకాయి పెట్టారని.. రాబోయే రోజుల్లో నెలకు వెయ్యి కోట్ల చొప్పున చెల్లిస్తామని ప్రకటించారు.


# మేడిగడ్డ వ్యవహారం.. కేసీఆర్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్.



హైదరాబాద్, ఫిబ్రవరి 24: మేడిగడ్డ అంశంపై కేసీఆర్ వేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. ఈ పిటిషన్‌పై వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం.. తీర్పును రిజర్వ్ చేసింది. మేడిగడ్డ కుంగిన వ్యవహారంపై భూపాలపల్లి కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కేసీఆర్, హరీష్ రావులు హైకోర్టులో సవాల్ చేశారు. లోయర్ కోర్టులో పిటిషన్ వేసిన రాజలింగమూర్తి చనిపోయాడని కోర్టుకు తెలిపారు కేసీఆర్ తరఫు అడ్వకేట్. అయితే, కేసు వేసిన పిటిషనర్ చనిపోయినా.. పిటిషన్ మెయిన్‌టేనబుల్ అని పీపీ వాదించారు. పిటిషనర్ చనిపోయినా లీగల్ హైర్‌ను ఇంప్లీడ్ చేసి మళ్లీ లోయర్ కోర్టుకు రిఫర్ చేయాలని ధర్మాసనాన్ని కోరారు పీపీ. అయితే, పీపీ వాదనలను వ్యతిరేకించారు కేసీఆర్ తరఫున లాయర్. లీగల్ హైర్‌ను ఇంప్లీడ్ చేయడం అనేది సమన్స్ కేసుకకు మాత్రమే వర్తిస్తుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇది క్రిమినల్ పిటిషన్ కాబట్టి లీగల్ హైర్‌కు ఆస్కారం లేదన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం.. తీర్పును రిజర్వ్ చేసింది.మేడిగడ్డ బ్యారేజీ కుంగిన వ్యవహారంలో కేసీఆర్, హరీష్ రావులను బాధ్యులను చేస్తూ రాజలింగమూర్తి అనే వ్యక్తి భూపాలపల్లి కోర్టులో క్రిమినల్ రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన కోర్టు.. కేసీఆర్, హరీష్ రావుకు నోటీసులు జారీ చేసింది. అయితే, జిల్లా కోర్టు తన పరిధికి మించి ఉత్తర్వులు జారీ చేసిందంటూ కేసీఆర్, హరీష్ రావు ఇద్దరూ హైకోర్టు ఆశ్రయించారు. భూపాలపల్లి కోర్టు ఉత్తర్వులను కొట్టివేయాలని కోరారు. దీనిపై హకోర్టులో 2లో

# రేవంత్ ప్రభుత్వంలో

# ఆ స్కీమ్ బాగుంది



మహబూబాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం పీపీపీ మోడ్‌లో నడుస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. పీపీపీ అంటే ఫోబియా, పాలిటిక్స్, పర్సెంటేజ్ అని విమర్శించారు. ఫోబియా అంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫోబియా పట్టుకుందని ఎద్దేవా చేశారు. మైక్ పట్టగానే కేసీఆర్‌ను తిట్టడం మించి ఇంకో ఆలోచన రేవంత్ రెడ్డికి రాదని విమర్శించారు. ప్రజా సమస్యలు, రైతుల కష్టాలు వదిలేసి ఎన్నికల ప్రచారానికి నిజామాబాద్ వెళ్లారని రేవంత్ ప్రభుత్వంలో ఆ స్కీమ్ బాగుందిధ్వజమెత్తారు. ఇవాళ(సోమవారం) మహబూబాబాద్‌లో కవిత పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో కవిత మాట్లాడారు. కొంతమంది రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని పదిశాతం సర్కార్ అని పిలుస్తున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎద్దేవా చేశారు.పలాన చోట పర్సెంటేజీ ఇస్తే పని చేస్తున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజాపాలన జరగడం లేదని మండిపడ్డారు. మహిళలకు రూ,. 2500 ఇవ్వలేదు కానీ ఇచ్చేశామని పక్క రాష్ట్రంలో ప్రకటనలు ఇస్తున్నారని విమర్శించారు. పీఆర్ స్టంట్ల మీద ఉన్న సోయి ప్రజలకు పనిచేయడంలో లేదన్నారు. ఉచిత బస్సు ప్రయాణం మంచిదే కానీ మహిళల ఆత్మగౌరవం దెబ్బతినే విధంగా చేయవద్దని చెప్పారు.బస్సుల సంఖ్య పెంచాలి... అప్పుడే మహిళలతో పాటు అందరికీ సీట్లు దొరుకుతాయని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ 12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ మొదలుపెట్టిన పనులను 2లో

# ట్యాపింగ్ కేసు..

## కాంగ్రెస్ వదిలినా.. బీజేపీ వదలదు

హైదరాబాద్, ఫిబ్రవరి 24: రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసును సీఎం రేవంత్ రెడ్డి నిర్వీర్యం చేస్తున్నారని కేంద్ర మంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆరోపించారు. ఈ కేసును సీబీఐకి అప్పగించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కేసు ఎలా ముందుకు వెళ్లదో తాము చూస్తామన్నారు. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసును కాంగ్రెస్ పార్టీ వదిలినా.. బీజేపీ మాత్రం వదిలే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. సోమవారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విలేకర్లతో 2లో



# వారిని ఎప్పుడు అరెస్ట్ చేస్తారు..

మంచిర్యాల: ఫోన్ ట్యాపింగ్ కేసుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్‌ను ఎందుకు అరెస్టు చేయడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ అంటున్నారని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసును పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి అనుకూలంగా వాడుకున్నారని.. గొర్రెల కుంభకోణాన్ని ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో వాడు కుంటున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో అమెరికాలో ఉన్న ప్రభాకర్ రావును ఎందుకు తీసుకు రావడం లేదని బండి సంజయ్‌ను ప్రశ్నించారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులను ఎప్పుడు తీసుకువస్తారో బండి సంజయ్ చెప్పాలని నిలదీశారు. గొర్రెల స్కీమ్‌లో తాము కేసులు పెడితే ఈడీ మొత్తం ఫైళ్లను తీసుకెళ్లిందని...అందులో నిందితులను ఎప్పుడు అరెస్టు చేస్తారో చెప్పాలని నిలదీశారు.

ఇవాళ(సోమవారం) మంచిర్యాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్, బీజేపీ పార్టీలపై సంచలన



వ్యాఖ్యలు చేశారు.బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎందకు పోటీ చేయడంలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో పోటీ చేయకుండా బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్‌రావులు కాంగ్రెస్‌ను ఓడించాలని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. పట్టభద్రులు గుండెలపై చేయి పెట్టుకుని ఆలోచించాలని కోరారు. కేసీఆర్ కుటుంబమంతా పట్టభద్రులే...మీరు ఎవరికి ఓటు వేస్తున్నారో చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఢిల్లీలో జరిగిన మంతనాలు ఏమిటో బీఆర్ఎస్ నేతలు చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి నిలదీశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ డిపాజిట్లను పోగొట్టుకుని ఎనిమిది చోట్ల 2లో

తెలంగాణ TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



## రేవంత్ ప్రభుత్వంలో ఆ స్కీమ్ బాగుంది

కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు.కేవలం రాజకీయం తప్పా పరిపాలనపై రేవంత్ సర్కారుకు దృష్టి లేదని చెప్పారు. మిర్చి రైతులు కన్నీరు పెట్టే పరిస్థితి ఏర్పడిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆందోళన వ్యక్తం చేశారు.

## మేడిగడ్డ వ్యవహారం.. కేసీఆర్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్.

విచారణ జరుగుతుండగానే.. ఫిర్యాదుదారుడైన రాజలింగమూర్తి హత్యకు గురయ్యాడు. దీంతో పిటిషనరే చనిపోయాక.. పిటిషన్‌కు విచారణార్హత ఎలా ఉంటుందని హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. ఈ క్రమంలో ఇటు పబ్లిక్ ప్రాసిక్యూటర్, అటు కేసీఆర్, హరీష్ రావు తరపు న్యాయవాదులు తమ తమ వాదనలు వినిపించారు. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం.. తీర్పును రిజర్వ్ చేసింది. మరి హైకోర్టు ఎలాంటి తీర్పు ఇస్తుందా? అని బీఆర్ఎస్ శ్రేణులతో పాటు.. సామాన్యుల్లోనూ ఉత్కంఠ నెలకొంది.

## వారిని ఎప్పుడు అరెస్ట్ చేస్తారు..

బీజేపీ ఎంపీలను గెలిపించారని ఆరోపించారు. గెలిచిన బీజేపీ ఎంపీలు, ఏడుగురు ఎమ్మెల్యేలు తెలంగాణ రాష్ట్రానికి తెచ్చింది ఏమిటో... మోదీ ఇచ్చింది ఏమిటో చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మోదీ ప్రధాని అయినప్పటి నుంచి తెలంగాణకు ఏం చేశారని నిలదీశారు. తుమ్మిడి హాట్టి వద్ద ప్రాజెక్టుకు మహారాష్ట్ర నుంచి అనుమతి ఎందుకు ఇప్పించలేదని సీఎం రేవంత్‌రెడ్డి అడిగారు.

## ట్యాపింగ్ కేసు.. కాంగ్రెస్ వదిలినా.. బీజేపీ వదలదు

మాట్లాడుతూ.. చీకటి ఒప్పందాలు చేసుకునే సంప్రదాయం కాంగ్రెస్ పార్టీకే ఉందన్నారు.మజ్లీస్, బీఆర్ఎస్, కమ్యూనిస్ట్ పార్టీలతోనే కాకుండా దేశ వ్యతిరేక శక్తులతో సైతం ఈ కాంగ్రెస్ పార్టీ చీకటి ఒప్పందాలు చేసుకుందని గుర్తు చేశారు. బీజేపీ ఏం చెబుతుందో.. అదే చేస్తుందని.. ఏం చేస్తుందో అదే చెబుతామని ఆయన పేర్కొన్నారు. అయితే సీఎం రేవంత్ రెడ్డి తాటాకు చప్పుళ్లకు తాము బెదరమన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు అనుమతిని రేవంత్ రెడ్డి సీఎం కాకముందే తాను తీసుకు వచ్చానని.. అలాంటి తనపైనే సీఎం రేవంత్ రెడ్డి ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.

## ఆవిరి అవుతున్న కాంగ్రెస్ గ్యారెంటీలు

### అయోమయంలో గృహలక్ష్మి మహిళలు

### బీజేపీ మండల ఉపాధక్షుడు కిషన్ నాయక్



**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ గృహలక్ష్మి ప్రతి మహిళకు నెలకు 2500/– ఆరోగ్యారంటీలు ప్రకటించి గద్దెనెక్కిన ప్రజా ప్రభుత్వం ఇప్పటికీ ఉసేతకపోవడంతో పెద్దమందడి మండల బిజెపి ఉపాధ్యక్షుడు కిషన్ నాయక్ ఒక ప్రకటనలో మండిపడ్డారు. ఈ సందర్భంగా పెద్దమందడి మండల భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షుడు కిషన్ నాయక్ మాట్లాడుతూ... తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 2023లో గదినెక్కడానికి చిలక పలుకులు పలికి గద్దెనెక్కిన తర్వాత ఇచ్చిన గ్యారెంటీలను మరచి ఉచిత బస్సు ప్రయాణం భరోసా కల్పిస్తున్నామని మహిళలకు సాకులు చెబుతూ మహిళలకు ఇచ్చిన మరో గ్యారంటీ గృహలక్ష్మి కింద నెలకు 2500/– రూపాయలు ప్రతి మహిళకు అమలు చేస్తామని ప్రజా ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు కావస్తున్న పక్కదారి పట్టించే విధంగా గృహలక్ష్మి కింద 2500/– పథకం ఆవిరిపోయే విధంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తుందని వారు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలలో భాగంగా ఒకటైన గృహలక్ష్మి పథకం వెంటనే ప్రతి గృహ మహిళకు 2500/– రూపాయల చొప్పున బ్యాంకు ఖాతాలో జమ చేయాలని వారి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు భారీ సంఖ్యలో మహిళలు పాల్గొని ధర్నాలు చేసే పరిస్థితులు నెలకొంటాయని వారు హెచ్చరించారు.

## గ్రామాల్లో హైమాస్ట్ లైట్ల ఏర్పాటుతో వెలుగులు

### లైట్ల ఏర్పటుతో కొత్తదనం సంతరించుకుంటున్న గ్రామాలు

### హైమాస్ట్ లైట్ల ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:** గ్రామాలలో ఏర్పాటు చేసే హైమాస్ట్ లైట్లతో పల్లెల్లో వెలుగులు నిండడంతో పాటు కొత్తదనం సంతరించుకుంటున్నాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.సోమవారం పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి, చీకరు చెట్టు తండా, వీరాయపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన, హైమాస్ట్ లైట్లు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు రెండు లక్షల ఖర్చుతో ఏర్పాటు చేసే ఈ హైమాస్ట్ లైట్లతో గ్రామాలలోని కూడళ్ళు వెలుగులతో నిండిపోతున్నాయని, గ్రామీణులకు ఇవి ఎంతగానో ఉపయోగపడుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.గ్రామాలలో ఏర్పాటు చేసిన ఈ హైమాస్ట్ లైట్ల నిర్వహణను సక్రమంగా చూసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.కార్యక్రమంలో మాజీ సర్పంచులు సిద్దయ్య, తిక్కన్న, రాధాకృష్ణ తిరుపతి రెడ్డి, నాయకులు



చందు, శ్రీశైలం, వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ కోజెంట్ ఈ -సర్వీసెస్ కి 7 గురు ఆర్జేసి డిగ్రీ విద్యార్థుల ఎంపిక





**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** ప్రముఖ సర్వీసెస్ సంస్థ కోజెంట్ ఈ %–% సర్వీసెస్ యస్.బి.ఐ.టి లో నిర్వహించిన ఆఫ్ క్యాంపస్ ప్లేస్ మెంట్ డ్రైవ్ కు ఆర్జేసి డిగ్రీ కళాశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు.ఇంజనీరింగ్ విద్యార్థులకు దీటు గా డిగ్రీ విద్యార్థులకు యాక్సిస్ బ్యాంక్ కు అనుబంధంగా వర్చువల్ బ్యాంకర్ పోస్ట్ లకు , అత్యధిక సంఖ్యలో విద్యార్థులు ఎంపికవ్వడం తమకు గర్వకారణమని కృష్ణ తెలిపారు. తమ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను అందించి వారి భవిష్యత్తుకు ఆలంబనగా ఉద్యోగ కల్పన చేకూ ర్చాలనేదే తమ సంకల్పం అని ఆయన తెలిపారు.ఖమ్మం లో ఏ డిగ్రీ కళాశాలకు సాధ్యం కాని విదంగా మా కళాశాల విద్యార్థులు ప్లేసెమెంట్ సాధించడం సంతోషం కలిగిందని ఆయన తెలియజేసారు.కంపెని హెచ్ ఆర్ మేనేజర్ ప్రబీష్ ఆధ్వర్యంలో వివిధ దశలలో నిర్వహించిన ఎంపికల పరీక్షలలో మొదట గ్రూప్ డిస్కషన్ అనంతరం చివరి హెచ్. ఆర్. రౌండ్లో 7 గురు విద్యార్థులు ఉద్యోగ అర్హత సాధించారని కళాశాల డైరెక్టర్ డా? జి. ధాత్రి తెలిపారు. ఎంపికైన విద్యార్థులు తమ డిగ్రీ ముగిసిన వెంటనే యాక్సిస్ బ్యాంక్ బెంగుళూరులో రిపోర్ట్ చేయాలనీ సంవత్సరానికి 260000/(రెండు లక్షల అరవై వేల రూపాయలు) ఆదాయం పొందుతారని ఆమె తెలిపారు.తమ కళాశాల విద్యార్దులు డిగ్రీ చివరి సంవత్సరములోనే వర్చువల్ బ్యాంకర్ ఉద్యోగలకు ఎంపిక అవ్వడం తమ కళాశాలకు గర్వకారణమని తెలిపారు. కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ వారి ఆధ్వర్యంలో వివిధ రంగాలలో ట్రైనింగ్ తోపాటు అత్యధిక సంఖ్యలో విద్యార్థులు ఎంపికవ్వడం ఎంతో ఆనంద దాయకమని, ఇప్పటి వరకు తమ కళాశాల నుండి ఏంతో మంది విద్యార్థులు ఉన్నతమైన ఉద్యోగాలు సాధించడం గర్వకారణమని దీనికి కృషి చేస్తున్న అధ్యాపక బృందానికి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. తదనంతర కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఏ. లింగయ్య, టి పి. ఒ కే. ఆంజనేయులు, ఏ సునంద, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి

### -గ్రీవెన్స్ బాధితుల వినతి

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** తెలంగాణ రాష్ట్రంలోని అగ్రిగోల్డ్ సంస్థ ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని బాధితులు కోరారు. సోమవారం తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం ఆధ్వర్యంలో గ్రీవెన్స్ జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డికి ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ కంపెనీ 1996లో ప్రారంభించబడిందని ప్రజల నుంచి పెద్ద మొత్తంలో డిపాజిట్లు సేకరించి వంచించారని ఆయన తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో రూ. 5వేల కోట్లు వసూలు చేసి ఆస్తులు కొనుగోలు చేశారని, రిసార్ట్స్ నిర్మించారని ఆయన తెలిపారు. 2015లో డిపాజిట్ దారులకు డబ్బులు తిరిగి ఇవ్వాల్సి వచ్చినప్పుడు అగ్రిగోల్డ్ యాజమాన్యం చేతులెత్తేసిందని దీనితో లక్షలాది మంది డిపాజిటర్లు నష్టపోయారన్నారు. ఒక తెలంగాణ రాష్ట్రంలోనే రూ. 500 కోట్ల వరకు చెల్లించాల్సిన సొమ్ము ఉంటుందని ఆయన తెలిపారు. అగ్రిగోల్డ్ ఆస్తులను వేలం వేసి బాధితులకు చెల్లించాలని ఆయన కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గోగుల వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, బాధితుల సంఘం నాయకులు మునగంటి వీరబ్రహ్మాచారి, తేనె వెంకయ్య, మోటపోతుల శ్రీరాములు, లక్ష్మి, రమేష్, హేమ, అనసూర్య, పరిమళ, విజయ, కృష్ణ, బాబురావు తదితరులు పాల్గొన్నారు.



## రెండు రోజులు పాటు మద్యం దుకాణాలు బంద్ :పోలీస్ కమిషనర్

**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:** ఈ నెల 27న నిర్వహించనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఖమ్మం కమిషనరేట్ పరిధిలో రెండు రోజులు పాటు మద్యం విక్రయాలను నిలిపివేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఓ ప్రకటనలో తెలిపారు.

మంగళవారం సాయంత్రం 4:00 గంటల నుండి గురువారం సాయంత్రం 4:00 గంటల వరకు పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా మద్యం దుకాణాలు బంద్ చేయాలని సూచించారు. వైన్ షాపులు, బార్లు, మద్యం సరఫరా చేసే రెస్టారెంట్లు, కల్లు కంపౌండ్‌లు మూసివేయాలని ఆదేశించారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా రెండు రోజుల పాటు మూసివేయాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం దుకాణాలు ఓపెన్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు పాటిస్తూ ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా సహకరించాలని కోరారు.




తెలంగాణ TELANGANA MUCHATLU TELTEL12273 ముచ్చట్లు తెలుగు దిన పత్రిక

## మేము గిరిజనులము మా వ్యవసాయ బోరు బావులకు విద్యుత్ సౌకర్యం కల్పించండి

### –ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారికి వినతి



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** రఘునాథ పాలెం మండల గిరిజన సంఘం మండల కమిటీ సభ్యులు బానోతు నాగేశ్వరావు మండల గిరిజన రైతుల కోసం సోమవారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి రైతుల కోరకు వ్యవసాయ బోరుబావులకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి తక్షణమే స్పందించి మాట్లాడుతూ.. గిరిజన రైతులకు సబ్సిడీ రూపంలో విద్యుత్ సౌకర్యం కల్పించే విధంగా



ధరఖాస్తు

తేది : 24/02/25

శ్రీయుత గౌరవనీయులైన ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు అధికారి బి.రాహుల్, ఐ.ఎ.ఎస్. గారికి నమస్కారించి వ్రాయునది ఏమనగా..

ముఖ్యవిషయము :

మా వ్యవసాయ భూముల యందు బోరు బావులకు విద్యుత్ సౌకర్యము కల్పించుట గురించి.

అయ్యా !

మేము అనగా

1) బాణోతు రాముకోటి, తండ్రి : మంజ్యా, వృత్తి : వ్యవసాయము, వయస్సు : 59 సం॥లు.
2) బాణోతు నాగేశ్వరరావు, తండ్రి : రాముకోటి, వృత్తి : వ్యవసాయము, వయస్సు : 35 సం॥లు.
3) బాణోతు శీలా, భర్త : నాగేశ్వరరావు, వృత్తి : వ్యవసాయము, వయస్సు : 34 సం॥లు.
4) భూక్యా దేవ్‌సింగ్, తండ్రి : జామలా, వృత్తి : వ్యవసాయము, వయస్సు : 55 సం॥లు.
5) భూక్యా శ్రీను, తండ్రి : బాపుసింగ్, వృత్తి : వ్యవసాయము, వయస్సు : 40 సం॥లు.
6) భూక్యా శివన్, తండ్రి : చిన్న (లేటు), వృత్తి : వ్యవసాయము, వయస్సు : 34 సం॥లు.

పైన తెలుపబడిన గిరిజన రైతులము రఘునాథపాలెం మండలం, ఈర్లపుడి రెవిన్యూ పరిధిలోని పుటాని తండ గ్రామ పంచాయితీకి చెందినవారము. మా వ్యవసాయ భూముల యందు బోరు బావులు ఉన్నవి. ఈ బోరు బావుల ద్వారా వరి, పత్తి, మిరప, పంటలను మరియు ఉద్యాన పంటలు కూరగాయలు, పామాయిల్ సాగుచేసే అవకాశం ఉన్నందున మా బోరు బావులకు విద్యుత్ సౌకర్యం లేనందున ప్రస్తుతం వర్షాలపై ఆధారపడి పంటలను పండిస్తున్నాము. ఈ సంవత్సరం పండించిన పంటలకు నీరు సదుపాయం లేక పంటలు ఎండిపోయి తీవ్ర నష్టవాటిల్లినది. ఈ విషయం కూడా మీ దృష్టికి తెస్తున్నాము. కావున మా యందు దయవుంచి మా బోరు బావులకు విద్యుత్ సౌకర్యము కల్పించి మా భూముల యందు బహుళ పంటలు పండించే దిశగా కృషి చేయగలరని కోరుతున్నాము. మా ముఖ్య ప్రార్థన.

నోట్ : సంప్రదించు ఫోన్ నెంబర్లు . 9989626248, 7036949579

జతపర్చునవి :
1) ఆధార్ కార్డు
2) భూమి యొక్క పాస్ బుక్
3) కుల ధృవీకరణ పత్రము.


ఇట్లు
తమ గిరిజన రైతులము.

1) 2) B. Nageswara Rao 3) 4) 5) 6)

APO(P) guide them reg Mee-seva & subsidy

కృషి చేస్తామన్నారు. అనంతరం విద్యుత్ అధికారి, ఏ డి ఈ ,కి ఆదేశాలు జారీ చేశారు.

## పూలు పండ్లు కార్యక్రమం లో పాల్గొన్న నాయకులు



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** చింతకాని మండలం నాగిలిగుండ గ్రామానికి చెందిన షేక్ జానీ మియా(బాబు) కుమార్తె ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి బిఆర్ఎస్ మండల నాయకులు గద్దం శ్రీను, కొంగర రాము హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వేపూరి రవీంద్రబాబు, షేక్ చిన్న జాన్, జర్నలిస్ట్ మదార్ సాహెబ్, షేక్ నాగుల్ మీరా, ముస్తఫా, నాగుల్ మీరా సింగరాయపాలెం తదితరులు పాల్గొన్నారు.

## కేరళ హెల్త్ పాలసీ అమలు పరచాలి-నున్నా నాగేశ్వరరావు

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
తెలంగాణ రాష్ట్రంలో కేరళ హెల్త్ పాలసీ తీసుకొని రావడం ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేయాలని సి పి ఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కోరారు. గత ఎనిమిది సంవత్సరాలుగా బోడేపూడి విజ్ఞాన కేంద్రం, మరియు సి పి ఎం పార్టీ ఖమ్మం టూ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మంలో నడుస్తున్న నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపు తిరిగి మార్చి ఫస్ట్ తేదీ శనివారం జరగబోతున్న సందర్భంగా సోమవారం మెడికల్ క్యాంపు వాలంటీర్ల సమావేశం సుందరయ్య భవన్ లో జరిగింది సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సందర్భంలో అయినా లేదా మరే వేరే కొత్త వైరస్ రోగాలు వచ్చినా వాటిని సమర్థవంతంగా తిప్పికొట్టడంలో గత పది సంవత్సరాలుగా కేరళ ముఖ్యమంత్రి విజయన్ లెఫ్ట్ ప్రభుత్వం ముందు వుంది అని తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ హెల్త్ కేంద్రం వుంటుంది అని, జనరల్ డాక్టర్ తో ఉచితంగా టెస్ట్ లు కూడా గ్రామ పంచాయతీ హెల్త్ కేంద్రంలో వుంటాయని తద్వారా పేదలకు కార్పోరేట్ ఆస్పత్రులకు వెళ్ళాల్సిన అవసరం లేదు అని తెలిపారు. ముఖ్యమైన నగరాల్లో ఆధునిక వైద్యం కూడా ఉచితంగా అక్కడ ప్రభుత్వం ఏర్పాటు చేసింది అని, ప్రధానంగా వైద్యుల కొరత, మందుల కొరత అక్కడ లేకుండా హెల్త్




రంగానికి తగిన నిధులు కేటాయించారు అని పేర్కొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టులు భర్తీ చేసి ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేయాలని కోరారు. ప్రయివేటు ఆసుపత్రి అధిక బిల్లులపై కూడా ప్రభుత్వం దృష్టి సారించి వైద్యం అనేది ప్రజలకు అందరికీ ఒక హక్కుగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, బి వి కె ట్రస్ట్ మేనేజర్ వై శ్రీనివాసరావు, పి ఝాన్సీ, పారుపల్లి అరుణ, ఎస్ కె అఫ్జల్, వాసిరెడ్డి వీరభద్రం, బోడపట్ల సుదర్శన్, నర్రా రమేష్, శివనారాయణ, కళ్యాణం నాగేశ్వరరావు , పి కృష్ణ రావు, జి శ్రీదేవి , జె వెంకన్న బాబు, సి హెచ్ భద్రం, పి వాసు, పి.నాగేశ్వరరావు , తదితరులు పాల్గొన్నారు

## సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన తప్పదు

### – రాష్ట్ర కార్యదర్శి కె. రాంనారాయణ

### –మార్చిలో టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా మహాసభలు

### – 28 నుంచి సభ్యత్వ పునరుద్దరణ

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
జర్నలిస్టుల సమస్యలను ప్రస్తుత ప్రభుత్వం పరిష్కరించడంలో నిర్లక్ష్య ధోరణిని అవలంభిస్తుందని టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర కార్యదర్శి కె. రాంనారాయణ ఆరోపించారు. అక్రిడేషన్లు, ఇండ్ల స్థలాల సమస్యలతో పాటు ఇతర సమస్యలు ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉన్నాయని ఆయన తెలిపారు.
టియుడబ్ల్యూజె (ఐజెయు) స్టీరింగ్ కమిటీ సమావేశం సోమవారం జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఖమ్మం లో జరిగింది. ఈ సమావేశంలో రాంనారాయణ మాట్లాడుతూ ఒక పక్క జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూనే మరో పక్క సంఘ నిర్మాణాన్ని పటిష్టం చేయాలని సూచించారు. జర్నలిస్టుల సమస్యల విషయంలో టియుడబ్ల్యూజె (ఐజెయు) రాజీ ధోరణిని అవలంభించబోదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచిన అక్రిడేషన్ల విషయంలో ఒక నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమన్నారు. హెల్త్ కార్డుల సమస్య కూడా పెండింగ్లో ఉందని పలువురు జర్నలిస్టులు సరైన సమయంలో వైద్యం అందక ప్రాణాలను కోల్పోతున్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో టియుడబ్ల్యూజె (ఐజెయు) ఖమ్మంజిల్లా మహాసభలను మార్చి చివరి వారంలో వైరాలో నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. దీనితో పాటు మాటేటి వేణుగోపాల్ కన్వీనర్ గా క్రమశిక్షణ కమిటీని, మైసా పాపారావు కన్వీనర్గా, సభ్యత్వ స్క్రూట్నీ కమిటీని ఏనుగు వెంకటేశ్వరరావు కన్వీనర్ మహాసభల నిర్వహణ కమిటీని ఏర్పాటు చేశారు. జిల్లాలోని పలువురు జర్నలిస్టులను ఈ కమిటీ సభ్యులుగా ఎంపిక చేయడం జరిగింది. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం త్వరలో పోరాట కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, జిల్లా కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర సమితి సభ్యులు సామినేని మురారి, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర బాధ్యులు నర్వనేని వెంకట్రావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి కనకం సైదులు, జిల్లా కోశాధికారి శివానంద, ఖమ్మం నియోజక వర్గ అధ్యక్ష, కార్యదర్శులు మైసా పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి: పోలీస్ కమిషనర్





**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** మత సామరస్యానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. మార్చి 2 నుంచి ప్రారంభంకానున్న రంజాన్ ఉపవాస దీక్షలను పురస్కరించుకొని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో మసీదు (ఇంచార్జులు) ముస్లిం మత పెద్దలతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...మత సామరస్యానికి ప్రతీకగా ఖమ్మం జిల్లా వుందని, సోదర భావంతో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ మెలగడం జిల్లాలో మంచి సంప్రదాయమని అన్నారు. ఇదే స్పూర్తితో రంజాన్ ఉపవాస దీక్షలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే పోలీసుశాఖ దృష్టికి తీసుకురావాలని ముస్లిం మత పెద్దలకు సూచించారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పోలీసుశాఖ పక్షాన పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని పెర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేయడంతో పాటు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. చోరీ లు జరగకుండా సీసీయస్ పోలీసులు, ఈవ్ టీజింగ్ జరగకుండా షీ టీమ్ బృందాలు అందుబాటులో వుండాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్బంగా వివిధ మత పెద్దలు తమ అభిప్రాయాలను వెల్లడించి పోలీసు తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్త చర్యలకు తమవంతు సహకారం అందజేస్తామని అన్నారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ లా%డ%ఆర్డర్ ప్రసాద్ రావు, టౌన్ ఏసీపీ రమణమూర్తి, సిఐ ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

## పవిత్ర మాసానికి స్వాగతం

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ఒకరి తప్పును పెద్దమనసు చేసుకుని క్షమించడం అంటే ఆషామాషీ వ్యవహారం కాదు! అలాగని అసంభవం, అసాధ్యం అంతకన్నా కాదు! తమ మిత్రులతో స్నేహం చెడిందంటే నెలల తరబడి మాట్లాడరు. ఒక్కోసారి సంవత్సరాల తరబడి ముఖాలు చూసుకోరు. కాస్త శ్రద్ధ చూపితే మనసుకు అయిన గాయం కూడా త్వరగానే మానుతుంది. గుండెల్లో గూడుకట్టుకున్న కల్మషాల మురికిని ఎప్పటికప్పుడు శుద్ధి చేసుకోవాలి. ఎంతటి వారినైనా క్షమించే విశాల హృదయం పెంపొందించుకోవాలి. మన హృదయాలను, మన పాపాలను కడిగేసే ఓ అతిథి మన ఇంటికి రాబోతున్నాడు. ఆ అతిథి మనకు నిగ్రహం నేర్పుతాడు. ఆగ్రహంపై అదుపు సాధించడం ఎలాగో చెబుతాడు. ఆకలిని అణగదొక్కడం ఎలాగో వివరిస్తాడు.మనపై మనం అదుపు సాధించడమెలాగో తర్ఫీదునిస్తాడు. ఆ అతిథి కోసం కోట్లాది మంది ముస్లింలు నెల రోజుల నుంచి ఎదురుచూస్తున్నారు. ఆ అపూర్వ అతిథిని స్వాగతించేందుకు వెయ్యికళ్లతో ఎదురుచూస్తున్నారు. ఆ అనుకోని అతిథి మరెవరో కాదు వరాల వసంతం.. శుభాల మాసం.. పవిత్ర రమజాన్. ఆకాశంలో రమజాన్ నెలవంక కనిపించగానే కోట్లాది ముస్లింల మోములు మెరిసిపోతాయి.
గుండెల్లో ప్రేమ ఉప్పొంగుతుంది. కల్మషాలన్నీ కడిగేసుకుంటారు. 'భాయి..భాయి' అని ఒకరినొకరు హృదయాలకు హత్తుకుంటారు. ప్రేమ, దయ, కారుణ్యం పొంగుతాయి. ఒకరిపట్ల ఒకరికి సానుభూతి అలవడుతుంది. నెలరోజుల ఉపవాసాలకు సంసిద్ధులవుతారు. బద్ధ విరోధులను సైతం ప్రేమించే తర్ఫీదు ఈ ఉపవాసాలు నేర్పుతాయి. సహెరీ, ఇఫ్తార్ సందళ్లు ప్రేమ, ఆప్యాయతలకు వేదికలవుతాయి.
ముహమ్మద్ ముజాహిద్, 96406 22076

## వాహనాల కొనుగోళ్ల కుంభకోణంపై విచారణ

రామగుండంలో జరిగిన వాహనాల కొనుగోళ్ల కుంభకోణంపై ప్రభుత్వం సీరియస్ అయ్యింది. ఈ వ్యవహారంపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాల్సిందిగా ప్రభుత్వ పాలన వ్యవహారాలశాఖ మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ మసూద్‌ను ఆదేశించింది. ఈ మేరకు ఆర్డీఎంఏ వరంగల్ మసూద్ సోమవారం రామ గుండం నగరపాలక సంస్థలో విచారణ జరిపారు. వాహ నాల కొనుగోళ్లలో, డీజిల్ వినియోగంలో అవకతవకల ఆరోపణలపై విచారణ జరిపారు. వాహనాల కొనుగోళ్లకు సంబంధించి ఫైళ్లు విజిలెన్స్ వద్ద ఉన్నాయని, అందుబాటు లో లేవని కార్పొరేషన్ ఇంజినీరింగ్ అధికారులు రామన్, జమీల్ పేర్కొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
TELTEL12273 అనునిత్యం ప్రజల పక్షం
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక
మంగళవారం 25-02- 2024


# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తాం

- జిల్లా కలెక్టర్, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం
- ఇళ్ల స్థలాల అంశం ప్రాసెస్ లో ఉంది..
- గ్రీవెన్స్ కు మీడియాను అనుమతిస్తాం..
- అదనపు కలెక్టర్ పిన్ రెడ్డి శ్రీనివాసరెడ్డి
- టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మ జిల్లా కమిటీ వినతి



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
జర్నలిస్టుల సమస్యలను జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ దృష్టికి తీసుకెళ్లి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చూస్తానని అదనపు కలెక్టర్ పిన్ రెడ్డి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశం ప్రాసెస్ లో ఉందని, దీనిపై ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిశాక కలెక్టర్ గారి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కు సోమవారం వినతి పత్రం సమర్పించారు.

ఇవీ సమస్యలు: ఇండ్ల స్థలాల విషయంలో సర్కారు ప్రత్యేక చొరవ చూపాలని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పల్లా కొండల్ రావు, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి కోరారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సర్కారు రివ్యూ పిటిషన్ వేసి సమస్య సానుకూలంగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే కొత్త విధానం ద్వారా ఇండ్లస్థలాలు ఇవ్వాలన్నారు. కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టి, ఉద్యోగుల మాదిరిగా అమలుచేయాలని కోరారు. జర్నలిస్తుల కంట్రిబ్యూషన్ ను ప్రభుత్వమే భరించాలన్నారు. ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో అమలయ్యేలా చొరవ తీసుకోవాలని కోరారు. కొత్త అక్రిడిటేషన్ కార్డులను అందజేయడంలో మీడియా అకాడమీ విఫలమైందన్నారు. ఇప్పటికే రెండుసార్లు వాయిదా వేసిందని, వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త కార్డులివ్వాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలుచేయాలని కోరారు. రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులను అరికట్టాలని, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ప్రత్యేక రక్షణ చట్టాన్ని తేవాలని విజ్ఞప్తి చేశారు. మహిళా జర్నలిస్టులకు పనిచేసే కార్యాలయం నుంచి ఇంటి వరకు రాత్రి పూట రవాణా సదుపాయం కల్పించాలన్నారు. అర్హత ఉన్న చిన్న, మధ్య తరహా పత్రికలు ఎంపానెల్మెంట్లో చేర్చాలని కోరారు. ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీజా గ్రీవెన్స్ కు ఎలక్ట్రానిక్ మీడియాను అనుమతించక పోవడాన్ని ఆక్షేపించారు. ప్రజా ప్రభుత్వానికి తలవంపులు తెచ్చే ఈ పద్ధతి మార్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల దయనీయ స్థితులను దృష్టిలో పెట్టుకుని వెంటనే సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వానికి సిఫారసు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదనపు కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, మోహన్ రావు, బాలకృష్ణ, సహాయ కార్యదర్శులు జక్కంపూడి కృష్ణ, నాగుల్ మీరా, నాయకులు పారుపల్లి కృష్ణారావు, బంకా వెంకటేష్, వీసారపు అంజయ్య, చేబ్రోలు నారాయణ, జర్నలిస్టులు ఎస్ కే సుభాను, ఉపేందర్, ధనాలకోట రవికుమార్, వేలాద్రి, ఎల్. వీరారెడ్డి, ఇరుగు వెంకటేశ్వర్లు, పడిశాల మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# పర్వతం పైన అభిమానాన్ని చాటుకున్న కార్యకర్త

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**
ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం వి ఎం బంజర గ్రామానికి చెందిన వర్మావత్ మోతి కుమార్ ప్రపంచంలోనే రెండవ అతి ఎత్తైన మౌంట్ ఎల్బ్రూస్ పర్వతం అధిరోహించి పర్వతం పైన ఎముకలు కొరికే చలిలో తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు గారి ఫోటోను ఆవిష్కరించి తన అభిమానాన్ని చాటుకోవడం జరిగింది.



# సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన రైతులు

**సత్తుపల్లి, ఆర్ సి, తెలంగాణ ముచ్చట్లు:**
కల్లూరు మండల పరిధిలో హనుమాతండా,వాచ్యానాయక్ తండా గ్రామ పంచాయతీ లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ,సోమవారం ఖమ్మం కలెక్టరేట్ లో రెండు గ్రామాలకు చెందిన రైతులు సబ్ కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు.రైతుల అభ్యర్ధన మేరకు సానుకూలంగా స్పందించిన సబ్ కలెక్టర్ ధాన్యం కొలుగోలు కేంద్రం ఏర్పాటుకు సహకరిస్తున్నట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ సాకారంతో రెండు గ్రామ పంచాయతీ లలో దాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుచేస్తారని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు కు సహకరిస్తున్న ఎమ్మెల్యేకు ,సబ్ కలెక్టర్ కు ఈ సందర్భంగా రైతులు ధన్యవాదాలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో భూక్యా శివకుమార్ నాయక్,భానోత్



పంతులు,భానోత్ లాల్ సింగ్ ,గుగులోత్ హనుమ తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో డిప్యూటీ సీఎం పీఏ మృతి

## పలువురు సంతాపం



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పీఏగా పనిచేస్తున్న ఖమ్మంకు చెందిన తక్కలపల్లి శ్రీనివాస్(49) సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. శ్రీనివాస్ ఐసీడీఎసి జిల్లా ప్రాజెక్టు ఆఫీస్లో సీనియర్అసిస్టెంట్ పనిచేశారు. ప్రస్తుత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎమ్మెల్యేగా ఉన్నప్పటి నుంచి దాదాపు 11 ఏండ్లగా ఆయనకు వ్యక్తిగత సహాయకులుగా పనిచేస్తున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. శ్రీనివాస్ ఆకాల మృతిపై పలువురు సంతాపం ప్రకటించారు.

# భట్టి పీఏ మృతికి ఎంపీ రఘురాం రెడ్డి సంతాపం


**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క వ్యక్తిగత సహాయకుడు (పీఏ) శ్రీనివాస్ గుండెపోటుతో మృతి చెందడం పట్ల ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కరుణగిరి సమీపంలోని ఆయన స్వగృహంలో ఉంచిన పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. శ్రీనివాస్ ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు. అతని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.



# జిల్లాలో ఎండిపోయిన వరి పంటను అధికారులు పరిశీలించాలి

## ఎకరాకు 25 వేల రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలి

## తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్....



**తెలంగాణ ముచ్చట్లు :** జిల్లాలో ఎండిపోయిన వరి పంటను సంబంధిత అధికారులు పరిశీలించి ఎకరాకు 25 వేల రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రోజున మోటకొండూరు మండలంలోని గిరిబోయినగూడెం గ్రామపంచాయతీ పరిధిలో మేడికుంటపల్లి గ్రామంలో పన్నాల కృష్ణారెడ్డి వరి పొలాన్ని రైతు సంఘం ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ 5 ఎకరాలు వరి నాటు పెడితే అందులో నాలుగు ఎకరాలు నీళ్లు లేక ఎండిపోయిందని తెలిపారు. రబీ సీజన్లో ఈ ఫిబ్రవరి మాసంలోనే ఎండలు తీవ్రం కావడంతో జిల్లాలో చాలా గ్రామాల్లో వరి పంట ఎండిపోయిందని అన్నారు. వచ్చే నెల నాటికి మరింత పరిపంట ఎండిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. వెంటనే సంబంధిత అధికారులు పంట పొలాలను పరిశీలించి ఎండిన వరి పంటను లెక్క తీయాలని ఎండిపోయిన పంట నష్టానికి నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. ప్రభుత్వం చెప్పినట్టుగా రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో నేటికీ జమ కాకపోవడంతో రైతులు అప్పులు చేసి పెట్టుబడి పెట్టారని, తీరా పంట చేతికొచ్చే సమయంలో ఎండిపోయి రైతులు దిక్కు తోచని పరిస్థితిలో ఉన్నారు అని అన్నారు. ప్రభుత్వం వెంటనే రైతు భరోసా డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. అప్పుల పాలైన రైతులను ఆదుకోవాలని అన్నారు. పది, పదిహేను రోజుల్లో బోర్లు, బావుల కింద సాగుచేసిన వరి పంట కోతకు రానున్నదని అందుకు అధికారులు వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మధ్య దళారుల దోపిడి నుండి కాపాడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొల్లూరు ఆంజనేయులు, రైతు సంఘం నాయకులు పైళ్ల దయాకర్ రెడ్డి, పీసరి మల్లారెడ్డి, నాళ్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేలపట్లలో బర్డ్‌ఫ్లూ నివారణ చర్యలు

రాష్ట్రంలోనే తొలి బర్డ్‌ఫ్లూ కేసు నమోదైన యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలో పశువైద్యాధికారులు నివారణ చర్యలు చేపట్టారు. మిగతా ప్రాంతాలకు బర్డ్‌ఫ్లూ వ్యాప్తి చెందకుండా గ్రా మంలోని కోళ్లఫాంలలో రెండు రోజులుగా శానిటేషన్ చేయిస్తూ, బ్లీచింగ్, సున్నం చల్లుతున్నారు. గ్రామంలోని కోళ్ల ఫాం పరిధిలో నిషేధిత ప్రాంతంగా ప్రకటించి ఆ ప్రాంతంలోకి ఎవరూ వెళ్లకూడదని గ్రామ పరిధిలోని ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. కిలోమీటరు పరిధి లో ఉన్న బ్రాయిలర్, నాటు కోళ్లను పూర్తిగా చంపివేస్తున్నారు. సోమవారం రాత్రి పశువైద్య సిబ్బంది ఇంటింటికీ తిరిగి నాటు కోళ్ల ను పట్టుకున్నారు. సిబ్బంది పీపీఈ కిట్లు, మాస్క్‌లు ధరించి నాటు కోళ్లను మెడ ప్రాం తంలో వంచి చంపివేశారు.

తెలంగాణ TELANGANA MUCHATLU అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# పొలాలలో మంటలు మండుతున్న మంటలను ఆర్పి ఆస్తి నష్టాన్ని నివారించిన ఆత్మకూరు పోలీస్




**తెలంగాణ ముచ్చట్లు :** ఈరోజు మధ్యాహ్నం 2.15 గంటల సమయంలో ఆత్మకూరు పోలీస్ పెట్రోలింగ్ కారు కొరటికల్ లో గల రైస్ మిల్ వద్ద పది ఎకరాలలో విస్తరించి ఉన్న గడ్డి మడులు తగులబడుతూ, రైస్ మిల్ వైపు అతి వేగంగా వ్యాపిస్తున్నాయని డయల్ 100 కాల్ రాగా.. యాకుబ్ ఖాన్, హెడ్ కానిస్టేబుల్ సారధ్యం లోని పెట్రోలింగ్ కార్ సిబ్బంది పది నిముషాలలో సంఘటనస్థలాన్ని చేరుకొని, పెట్రోలింగ్ కారు లో వెళ్తూనే నీళ్ల ట్యాంకర్ ని సంఘటన స్థలానికి పిలిపించి, మరో పది నిముషాలలో పది ఎకరాలలో వ్యాపించిన మంటల్ని ఆర్పారు.

ఆత్మకూరు పెట్రోలింగ్ సిబ్బంది వీరోచితంగా పోరాడి తెగువతో కేవలం 20 నిముషాలలో పూర్తి స్థాయిలో మంటల్ని అదుపులోకి తెచ్చి, కోటి రూపాయల విలువ చేసే రైస్ మిల్, గడ్డి వాములు, కట్టేసిన పశువులు అగ్నికి ఆహుతి కాకుండా కాపాడారు.

# సుశ్రుత గ్రామీణ వైద్యులను ఐ ఎం ఏ, జూనియర్ డాక్టర్లు అవమానించినట్టు మాట్లాడడం బాధాకరం

**తెలంగాణ ముచ్చట్లు :** ఆత్మకూరు మండల కేంద్రంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు బి ఎల్ నారాయణ గౌడ్ మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు శాంతియుతంగా ఇందిరా పార్కు దగ్గర 18 వ తేదీ రోజున పెట్టుకున్న ఆత్మ గౌరవ సభకి శాసన మండలి సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం సార్ ని ఆహ్వానిస్తే వారు గ్రామీణ వైద్యుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోయి మీకు న్యాయం చేస్తా అని మాకు మాట ఇచ్చిన సందర్భంగా అక్కసుతో ఐ ఎం ఏ డాక్టర్లు , జూనియర్ డాక్టర్లు వాళ్ళ ఇష్టానుసారంగా మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు అనే వారు అసలే వైద్యులు కారు అని పిచ్చి కూతలు కూస్తున్న డాక్టర్ల అందరికి ఒక్కటే విజ్ఞప్తి మేము ధర్మ బద్ధంగా , శాంతియుతంగా మేము చేస్తున్న పోరాటానికి అడ్డు రావొద్దు అని కోరుతున్నాము . మా న్యాయ పరమైన హక్కులను ప్రభుత్వానికి విన్నవిస్తున్నామని మధ్యలో మీకు సంబంధం లేకున్నా మా గ్రామీణ వైద్యులని నకిలీ డాక్టర్లు గా ముద్ర వేసే ఆలోచనలో ఉన్న మీరు అవి మానుకోవాలని కోరారు . ఇప్పటికి , ఎప్పటికి గ్రామాలల్లో ఉన్న ప్రజలకు గ్రామీణ వైద్యునీ సేవలు కొడుకుతో సమానమని అని గుర్తు చేశారు .



# గుంతలుగా మారిన రోడ్లు

## రోడ్డు సమస్యల గురించి సబ్ కలెక్టర్ గారికి వినతి పత్రం



**తెలంగాణ ముచ్చట్లు :** సోమవారం నాడు రోడ్డు సమస్యల గురించి సబ్ కలెక్టర్ గారికి విన్నతి పత్రం అందజేసిన టిఆర్ఎస్ మండల నాయకులు గ్రామాలలో రోడ్ మరియు ఇతరత్రా %జ.జ% రోడ్ గుంతలు కావటము తో ప్రజలు ప్రమాదాలకు గురి అవుతున్నారు. నవబుపేట్ మండలంలోని టౌన్ లో గల రోడ్లు గుంతలు మరియు కాంక్రీట్ తేలటముతో, ప్రతి రోజు టూ వీలర్ ప్రయాణికులు మరియు పాదాచారాలు అనేక ప్రమాదాలకు గురి అవుతున్నారు. పులిమామిడి గేట్ నుండి వయా పులుమామిడి, లింగంపల్లి, ఎల్లకొండ నుండి ముబారక్ పూర్ వరకు గల రోడ్లు కూడా గుంతలు కావటము మరియు పూర్తిగా శిథిలావస్థలో ఉండటముతో టూ వీలర్ ప్రయాణికులు మరియు పదాచారాలు అనేక ప్రమాదాలకు గురి అవుతున్నారు. పూలపల్లి %=దీ% రోడ్ నుండి సరేగూడ, గంగ్యాడ, గొల్లగూడ, ఎల్లకొండ వరకు గల రోడ్ కూడా గుంతలు కావటము తో చాల ప్రమాదాలు జరుగుతున్నాయి, మరియు గుబ్బడి పతేపూర్ నుండి గంగ్యాడ వరకు మరియు నవాబుపేట్ నుండి చిట్టిగిద్ద, చిట్టిగడ్డ రైల్వే స్టేషన్ రోడ్ వరకు గల రోడ్ కూడా గుంతలు కావటము తో ప్రమాదాలు జరుగుతున్నయి ఇట్టి విషయము పై మా స్థానిక %మీాూ% గారికి ఎన్ని సార్లు విన్నవించిన, ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు ఇట్టి విషయము పై ధర్నాలు చేస్తాము. కావున తమరు దయచేసి ఇట్టి సమస్యలు పరిష్కరించగలరు. నవబుపేట్ మండలం %దీ.=.ూ% పార్టీ ప్రెసిడెంట్, %దీ.=ూ% పార్టీ కార్యకర్తలుకార్యనిర్వణ అధ్యక్షులు గణపురం శా%శీ%త్ కుమార్ కార్య కార్య నిర్వాణ అధ్యక్షులు వడ్ల పురుషోత్తం, ప్రచార కార్యదర్శి నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి,జగన్ తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ లో కలుషితమైతున్న ముసినది

- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లీకేజీల ద్వారా కలుషితమైతున్న బావులు బోర్లు మిషన్ భగీరథ నీళ్ల
- ప్రభుత్వం ఎమర్జెన్సీ కింద ప్రకటించుకొని వెంటనే శాశ్వత పరిష్కారం చేయాలి
- అడ్వకేట్ రాజేందర్ గౌడ్ టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి








**తెలంగాణ ముచ్చట్లు :**

సోమవారం నాడు బి.ఆర్.ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్ గారి ఆధ్వర్యంలో మూసి నది ని ప్రక్షాళన చేయాలని చెప్పి అదే విధంగా వికారాబాద్ మున్సిపాలిటీ లోపల డ్రైనేజీ నీళ్లతో బావులు బోర్లు డ్రైనేజ్ వాటర్ లీకేజీతో కలుషితం అవుతున్న వాటిపై శాశ్వతమైన పరిష్కారం చూపాలని చెప్పి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ గారికి అదేవిధంగా మున్సిపల్ ఆఫీస్ లో మున్సిపల్ కమిషనర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాజేందర్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ మూసి ప్రక్షాళన చేపట్టాలని ప్రభుత్వానికి నిజంగా ఉంటే మూసి జన్మస్థలమైన వికారాబాద్ నుంచి చేయాలిగాని హైదరాబాద్ లో హై డ్రామా ఆడుతున్నారని చెప్పి ఆరోపించడం జరిగింది .కాబట్టి వెంటనే ముఖ్యమంత్రి మంత్రుల బృందంతో వికారాబాద్ లోపల ఏ ప్రాంతంలో లో అయితే మూసి కలుషితానికి గురవుతుందో ఆ ప్రాంతాన్ని సందర్శించి కలుషితం కాకుండా డ్రైనేజ్ వాటర్ మూసిలో కలపకుండా అదేవిధంగా వివిధ గ్రామ పంచాయతీల మోరీలను మూసిల కల్పకుండా మూసిని ప్రక్షాళన చేయాలని చెప్పి రాజేంద్ర గౌడ్ గారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది . అదేవిధంగా వికారాబాద్ మున్సిపాలిటీ లోపల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వాటర్ బోర్లలో మిషన్ భగీరథ నీళ్లల్లోకి లీక్ అవుతున్న సందర్భాన్ని గుర్తుచేస్తూ గత సంవత్సరం మొదలుగా స్వయంగా తాను ఈ యొక్క కలుషితమైన బోర్లు బావులు టాప్ వాటర్ ఇండ్లను స్వయంగా తానే పరామర్శించి సందర్శించడం జరిగింది అని చెప్పి మీడియాకు ఫోటోలు రూపంలో చూపుతున్న దీని పట్ల శాశ్వతమైన పరిష్కారం ప్రభుత్వం చేపట్టాలని చెప్పి అదే విధంగా జీవో 190 ద్వారా %ఎఖణాూ% అని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎమర్జెన్సీ కింద ఈ రెండు అంశాలను చేర్చి ప్రభుత్వ ప్రజలకు మంచి శుద్ధమైన మూసి నదిని అదేవిధంగా శుద్ధమైన త్రాగునీరుని అందించాలని ని చెప్పి డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు గఫర్ బి ఆర్ స్ నాయకులు రాఘవేందర్ రెడ్డి సత్యనారాయణ యాదయ్య భరత్ షాబాస్ సురేందర్ రెడ్డి నరసింహ నగేష్ సాజిద్ శ్రీనివాస్ రాఘవేందర్ రెడ్డి అక్రమ్ మహేందర్ రాజు అత్తాపూర్ యాదయ్య నరసింహ నగేష్ నాయక్ తదితరులు పాల్గొనడం జరిగింది

# ఘనంగా హజరత్ సయ్యద్ సాదత్ షా ఖాద్రీ రహమతుల్లా అలై ఉరస్ ఉత్సవాలు..

**తెలంగాణ ముచ్చట్లు :** ఘట్కేసర్ పట్టణం మున్సిపల్ లోని నారపల్లి సాదత్ అలి గూడెం చౌరస్తా వద్ద గల దర్గా హజరత్ సయ్యద్ సాదత్ షా ఖాద్రి రహేమతుల్లాహ్ అలై దర్గా ఉర్సు ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు,ముత వల్లి దర్గా,సేవకులు ఎండీ ఇక్బాల్ ఎండీ వాజిద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దర్గా పై పూల చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చడం జరిగింది. ఈసందర్భంగా ఊతవల్లి మాట్లాడుతూ ప్రతి,సంవత్సరం లాగా ఈ సంవత్సరం,కూడ ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. ఫాతిహాసాని మరియు ఖవ్వాలి ఆ తర్వాత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు గ్రామ ప్రజలు భక్తులు బంధువులు అధిక సంఖ్యలో పాల్గొనీ దర్గా హజరత్ ప్రార్థనలో పాల్గొన్నారు. అలాగే ఉర్సు ఉత్సవాలకు,సహకరించిన ప్రతి ఒక్కరికి,ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో మొహమ్మద్ నాసిర్ అలి, మొహమ్మద్ అక్బర్, మొహమ్మద్ వాజిద్, మొహమ్మద్ అన్వర్, మొహమ్మద్ జావిద్ అలీ, మొహమ్మద్ ఇక్బాల్ అలీ, మహమ్మద్ అంజద్, మొహమ్మద్ సాబిర్ అలీ, మహమ్మద్ అస్మత్, మహమ్మద్ బషీర్, మొహమ్మద్ షౌకత్ అలీ, మొహమ్మద్ మక్సాద్ అలి, మహమ్మద్ మజీద్, మహమ్మద్ సమీర్, సోహెల్, మొహమ్మద్ సల్మాన్, మహమ్మద్ అమీర్, సోహెల్, మొహమ్మద్ ఇనాయత్, మహమ్మద్ అయాజ్, మహమ్మద్ అర్షద్, మరియు గ్రామ ప్రజలు భక్తులుతదితరులు భారీ సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
మంగళవారం 25-02- 2024
వరంగల్ 6

# ఆదర్శవంతమైన రాజకీయాలు డబ్బు లేని రాజకీయాలే



**తెలంగాణ ముచ్చట్లు :** ప్రస్తుతం జరుగుతున్న ఎమ్మెల్సీ ఉపాధ్యాయ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలలో. డబ్బు తీసుకోకుండా ఓటు హక్కు ఉపయోగించాలి ..డబ్బు లేని రాజకీయాలు మాత్రమే తీసుకురావాల్సిన అవసరం ఉంది. ఓటర్ దేవులపై ఆధారపడింది ఓటు హక్కు ఉపయోగిస్తున్నంత విద్యావంతులే మేధావులు కాబట్టి వీళ్ళు వీలైనంత డబ్బు తీసుకోకుండా మాత్రమే ఓటు వేయాలి .ఎవరైతే డబ్బు తీసుకోకుండా ఓటు హక్కు ఉపయోగిస్తారు. వాళ్లు ప్రజాస్వామ్య పరిరక్షకులు ప్రజాస్వామ్య విధానాల అమలు పరచాలంటే ఎవరైనా ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఎన్నిక కావాలంటే డబ్బు ఫ్రెండ్ రాజకీయాలే కొనసాగాలి.. డబ్బులు ఇవ్వడం తీసుకోవడం రెండు నేరమే 9676273325, కొండ కృష్ణ 9676273325

# సంత్ గాడ్గే బాబాకు భారత రత్న ప్రకటించాలి

## -స్వచ్ఛ భారత్ కు సంత్ గాడ్గే బాబాగా నామకరణం చేయాలి!

## -ఆర్ఆర్ పిఎస్ అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే డిమాండ్!



**తెలంగాణ ముచ్చట్లు :** సంత్ గాడ్గే బాబాకు భారతరత్న అవార్డును ప్రకటించి స్వచ్ఛభారత్ కార్యక్రమానికి సంత్ గాడ్గే బాబా కార్యక్రమంగా నామకరణం చేయాలని రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్ బీసీ సాధికారత కార్యాలయంలో ఆల్ ఇండియా దోభి మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చల్లా వీరేషం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిరుకలి శంకర్ అధ్యక్షతన జరిగిన స్వచ్ఛ భారత్ పితామహుడు సంత్ గాడ్గే బాబా 149 వ జయంతి కార్యక్రమానికి అతిథిగా హాజరైన మహాత్మా జనాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే మాట్లాడుతూ

సంత్ గాడ్గే బాబా మహరాజ్ మహారాష్ట్రలోని అమరావతి జిల్లా షేన్ గావ్ గ్రామంలో 1876 సంవత్సరం ఫిబ్రవరి 23న జన్మించి తన జీవితకాలం మొత్తం చీపురు చేతబట్టి మురికి వాడలను శుభ్రపరిచిన గొప్ప సంఘ సంస్కర్త అని అన్నారు.గాడ్గే ఒక సాధువు మాత్రమే కాదని,ఒక సంఘ సంస్కర్త అని ఆరోజుల్లో ఆయన పరిశుభ్రత గురించి బోధిస్తూ, తాను వెళ్ళిన ప్రతి గ్రామంలో చీపురుతో మురికి వాడలు శుభ్రం చేసేవారని తెలిపారు.గాడ్గే ప్రజల నుండి విరాళాలు సేకరించి ఆ సొమ్ముతో పాఠశాలలు, వైద్యశాలలు, సత్రాలు నిర్మించి సామాజిక దురాచారాల్ని,అంధ విశ్వాసాలను ఖండిస్తూ మద్య పానం,జంతు బలి నిరసించే వారని,మానవ సేవను బోధించి తాను ఆచరించి చూపేవారని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో భీమనపెల్లి విటోభ,రిటైర్డ్ ఆర్డిఓ సూర్యనారాయణ నాయి,మున్నూరు కాపు సంఘం రామ్ నర్సయ్య,ఏపి బీజేపీ ఓబీసీ మోర్చ రాష్ట్ర కన్వీనర్ కేటిగుంట్ల సుబ్బారాయుడు,మహబూబ్ నగర్ రజక సంఘం జిల్లా అధ్యక్షుడు ఇటికల బండలయ్య, రజక సంఘం మహిళా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గా రాణి,మేఘన, జర్నలిస్ట్ ఆత్మూరి సంజీవ్ రాజ్, బీసీ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్, మహమ్మద్ అన్వర్, శ్రీనివాస్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లన్న జాతర,,,



**తెలంగాణ ముచ్చట్లు :** శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలో ని బుల్కాపూర్ లో సోమవారం మల్లన్న జాతరలో ముఖ్య అతిథి గా తెలంగాణ రా ష్ట్ర డైరీ డెవలప్మెంట్ కోపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు దేవులా నాయక్ లు హాజరై ప్రత్యేక పూజలు చేశారు, ఈ కార్యక్రమంలో శంకరపల్లి పిఎసిఎస్ డైరెక్టర్ మణికొండ ప్రతాప్ రెడ్డి, శంకర్పల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు లక్ష్మమ్మ రాంరెడ్డి, గోపాల్, నాయకులు మణికొండ మధుసూదన్ రెడ్డి, అన్న ప్రసాదం దాతలు అయ్యప్ప రాజశేఖర్ రెడ్డి, బాలన్న గారి కరుణాకర్ రెడ్డి, బాలన్న గారి వినయ్ వర్ధన్ రెడ్డి, పంతం శివకుమార్ యాదవ్, కంకంటి సంతోష్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ కార్యక్రమం బుల్కాపురం కురుమ, యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు

# డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత



**తెలంగాణ ముచ్చట్లు :** భువనగిరి మంలంలోని సూరేపల్లి గ్రామానికి చెందిన కోడెం భాస్కర్ మరియు పచ్చర్లబోడు తండ గ్రామానికి చెందిన గుగులోత్ శ్రీను అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా సోమవారం రోజున బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, సామాజికవేత్త డా? ర్యాకల శ్రీనివాస్ మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించి రెండు కుటుంబాలకు 5వేలు చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులో ఆ కుటుంబాలకు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ యం.పి.పి. కేశపట్నం రమేష్, మాజీ సర్పంచ్లు రెడ్డినాయక్, భగవాన్, నాయకులు బాత్క అశోక్, కొండూరు అంజనేయులు, బొడ్డు మైసయ్య, చందర్ గోలియ, కొండూరు సత్యనారాయణ, కాసుల శంకరయ్య,పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుని కుటుంబానికి ఆర్థిక చేయూత

**తెలంగాణ ముచ్చట్లు :** పేదరికం నుండి వచ్చి తమతో కలిసి పోలీస్ ఉద్యోగం సాధించి,2011 లో కాకినాడ నందు ఒకేదగ్గర అందరూ ట్రైనింగ్ పూర్తిచేసి యూసుఫ్ గూడా నందు 13 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ దోసపాటి బాలరాజు 28/12/2024 న మరణించడం జరిగింది ఇట్టి విషయం తెలుసుకున్న వారి సహచర ఉద్యోగులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ మిత్రుని కుటుంబానికి ఏదైనా సహాయం చేయాలి అని తలచి తమవంతుగా (1,30,000) ఒకలక్ష ముప్పై వేల రూపాయలను సేకరించి వాటిని బాలరాజు చిన్న కూతురు శ్రావణి పేరు మీద పోస్ట్ ఆఫీసులో అకౌంట్ తీసి పాస్ బుక్ ను వారి కుటుంబసభ్యులకు అందజేయడం జరిగింది. బాలరాజు కుటుంబసభ్యులు భావోద్వేగానికి లోనై స్నేహానికి విలువ ఇచ్చి సహాయం చేసినందుకు సహచర ఉద్యోగులందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ ప్రసాద్ ముదిరాజ్,రామకృష్ణ ముదిరాజ్,స్వామి,మురళీ,కుటుంబసభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



# 02 రాజాపేట.. ఫోటో రైటప్ : ప్రచారం చేస్తున్న జిల్లా మహిళా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి చంద్ర

## పులి సరోత్తం రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి ....

## భారతీయ జనతా మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి చంద్ర ..

## మహిళా మొర్చా ఆధ్వర్యంలో టీచర్స్ ఎమ్మెల్సీ ప్రచారం. ......




**తెలంగాణ ముచ్చట్లు :** బిజెపి బలపరిచిన టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బీజేపీ మహిళ మోర్చ జిల్లా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి చంద్ర అన్నారు. సోమవారం సరోత్తం రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని గౌరాయపల్లి, మాసాయిపేట, యాదగిరిపల్లి,యాదగిరిగుట్ట బాలుర , బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను కల్సి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మహిళా మోర్చా ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు 317 జీవో కి విరుద్ధంగా కొట్లాడినటువంటి పార్టీ బిజెపి అని అన్నారు. ప్రజల పక్షాన ఉండే పార్టీ, సమస్యల మీద కొట్లాడే పార్టీ, భారతీయ జనతా పార్టీ అని అలాంటి పార్టీ బలపరిచిన అభ్యర్థి పులి సరోత్తం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట రూరల్ అధ్యక్షురాలు గుంటిపల్లి మహేశ్వరి సత్యం మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి బూర్గు లాస్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ మహేష్ , బెలిదే అశోక్, విష్ణు,యాకూబ్ తదితరులు పాల్గొన్నారు...

# మహిళలకు ఆర్థిక అక్షరాస్యత అవసరం

మహిళలకు ఆర్థిక అక్షరాస్యత అవసరమని అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) కే.గంగాధర్ అన్నారు. మహిళల ఆర్థిక వృద్ధి మంచి సమాజ నిర్మాణానికి దోహదపడుతుందన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీ వరకు ఆర్థిక అక్షరాస్యతా వారోత్సవాన్ని (ఫైనాన్షియల్ లిటరసీ వీక్)ను కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత-మహిళల శ్రేయస్సుపై ఈ సంవత్సరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వారిని ఆర్థిక అక్షరాస్యతపై కీలక పాత్ర వహించేలా ప్రోత్సహిస్తామన్నారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో కలెక్టరేట్ పరిసరాల్లో మహిళ లు ర్యాలీ నిర్వహించారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU TELTEL12273 తెలుగు దిన పత్రిక

## జగదీశ్వర్ గౌడ్ కు శుభాకాంక్షలు వెల్లువ




**తెలంగాణ ముచ్చట్లు :** జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా ఎన్నికైన మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకులపై అక్రమ కేసు పెడితే తాటతీస్తాం

- వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే
- రైతులు కేసీఆర్ ని గుండెలో పెట్టుకొని చూసుకుంటున్నారు
- అధికారం ఎవరికి శాశ్వతం కాదు
- కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డ మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**తెలంగాణ ముచ్చట్లు :** బిఆర్ఎస్ పార్టీ నాయకులపై కార్యకర్తలపై తప్పుడు కేసులు పెడితే సహించేది లేదు. కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ సందర్భంగా దేవరుప్పుల మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ పై కార్యకర్తలపై అక్రమ కేసు పెట్టి ఇతర సెక్షన్ పై కేసు నమోదు చేయించిన కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం తప్పదు అన్నారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదన్నారు. వచ్చే తాము అధికారులకు వస్తామని. ప్రతిదానికి సమాధానం అప్పుడు వస్తుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడితే ఇక్కడ భయపడే వాళ్ళు ఎవరూ లేరని గుర్తు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీని హెచ్చరించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఇప్పటికైనా ప్రజల కష్టాలు తెలుసుకుని రైతులకు నీళ్లు అందించే ఏర్పాటు చేయండి. గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలోనే అభివృద్ధి జరిగింది తప్ప. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎప్పుడైనా అభివృద్ధి కోసం పోరాడిందా. దొంగ హామీలతో కాంగ్రెస్ అధికారులకు వచ్చిందని అమలు కానీ హామీలతో అధికారులకు వచ్చి రైతులను ఆగం చేస్తున్నారని మండిపడ్డ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. రైతులు మళ్లీ బోర్లు వేసుకుని పరిస్థితి వచ్చిందని. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో మంత్రులు కూడా ఏం మాట్లాడాలో ఎవరికి అర్థం కావడం లేదని తెలిపారు. కాంగ్రెస్ వచ్చింది కష్టాలు వచ్చాయని రాష్ట్రంలో రైతులను అనుకుంటున్నారని సకాలంలో రైతుబంధు లేదు. రైతు బీమా లేదు. యూరియా బస్తాలు ఇవ్వడం లేదు రైతులు చాలా బాధ పడుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జనగాం జిల్లా నాయకుడు పల్ల సుందర్ రా%శీ%రెడ్డి మాట్లాడుతూ. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి. బిఆర్ఎస్ పార్టీ నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారు. ఇది మంచి పద్ధతి కాదని హెచ్చరించిన సుందర్ రా0రెడ్డి, మీకు కాంగ్రెస్ పార్టీ ప్రజలు అధికారం ఇచ్చారు. అది దృష్టిలో పెట్టుకొని పనిచేయండి అంతే తప్పు బిఆర్ఎస్ పార్టీ నాయకులపై కేసులు పెట్టించి జైలుకు పంపిస్తాం. మీ అంత చూస్తాం అంటే మాత్రం ఇక్కడ బిఆర్ఎస్ పార్టీ ఊరుకునే పరిస్థితి లేదని మండిపడ్డారు. గత నాలుగు నెలల కింద చిన్నమదూరు గ్రామంలో వంగ అర్జున్ గౌడుగు మల్లికార్జున్. వీళ్ళ మీద అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించారు. లోకదాల్లో కొట్లాడితే న్యాయమే గెలిచిందని ఒక్కసారి గుర్తు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ కి హెచ్చరించారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై నాయకులపై అక్రమ కేసులు పెట్టలేదని. మేము అప్పుడు అభివృద్ధిపై దృష్టి పెట్టామని. మీలాగా చిల్లర రాజకీయాలు చెయ్యమని ఒకసారి ఆలోచించుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులను తెలిపారు. ఈ కార్యక్రమంలో, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## ఫ్యాబ్రికేషన్ కార్మికునికి రావలసిన వేతనం ఇప్పించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు

### శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్



**తెలంగాణ ముచ్చట్లు : :** కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం ఇండస్ట్రీ ఏరియాలో "భాష ఖాన్ ఫ్యాబ్రికేషన్" లో ప్రవీణ్, అనే కార్మికుడు ఫ్యాబ్రికేషన్ షాప్ లో గత కొన్ని సంవత్సరల నుంచి ఫ్యాబ్రికేషన్ ఓనర్ భాష ఖాన్ దగ్గర చేసేవారు కొన్ని అనివార్య కారణాలవల్ల కార్మికుడు ప్రవీణ్ కు రావలసిన వేత్తనం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుండడంతో ఫ్యాబ్రికేషన్ వర్క్ మానేయడం జరిగింది. మొత్తం రావాల్సిన వేతనం 25,000/- వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా పలుమార్లు ఫ్యాబ్రికేషన్ ఓనర్ ఎండి. భాష ఖాన్ ను ఎంత అడిగిన నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన కార్మికుడు ప్రవీణ్, తమకు తెలిసిన తోటి కార్మికుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన ఫ్యాబ్రికేషన్ షాప్ దగ్గరికి వెళ్లి ఓనర్ ఎండి. భాష తో పలుమార్లు చర్చించి కార్మికుడికి మొత్తం రావాల్సిన వేతనం వేతనం, 25,000/- వేల రూపాయలు ఇప్పించడం జరిగింది. ఫ్యాబ్రికేషన్ కార్మికుడు ప్రవీణ్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు, తెలియజేశారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, పాల్గొన్నారు.

## శంకర్ నగర్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



**తెలంగాణ ముచ్చట్లు :** చందానగర్ డివిజన్ పరిధిలోని శంకర్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు సీనియర్ నాయకుడు రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను శాలువాతో సన్మానించి, అభినందించారు. శంకర్ నగర్ కాలనీ అభివృద్ధికి, పార్క్ అభివృద్ధి పనులకు రూ. 10,00,000, పది లక్షలు సీసీ కెమెరాల ఏర్పాటు కొరకు రూ. 5,00,000 వ్యయంతో ఎమ్మెల్యే డి ఎఫ్ ఫండ్స్ ద్వారా పార్క్ అభివృద్ధి, సీసీ కెమెరాల ఏర్పాటుకై నిధుల మంజూరి కొరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి పంపిన మంజూరు పత్రాలను శంకర్ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులకు పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అందజేశారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ శంకర్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్ డి ఎఫ్ నిధుల ద్వారా పార్క్ అభివృద్ధి, సీసీ కెమెరాల ఏర్పాటుకై నిధుల మంజూరికి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి పంపిన మంజూరి పత్రాలను కాలనీ అసోసియేషన్ సభ్యులకు అందచేయడం జరిగిందని, శంకర్ నగర్ కాలనీని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు రఘునాథ్ రెడ్డి, శంకర్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు అధ్యక్షుడు కె. ప్రవీణ్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పిటి చౌదరి, జనరల్ సెక్రెటరీ వి కృష్ణ మూర్తి, జాయింట్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్ , సురేష్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలు కృష్ణమూర్తి, శ్రీనివాస్, కోశాధికారి సిహెచ్ మల్లికార్జున రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మా జోలికి వస్తే ఊరుకోం..

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ



**తెలంగాణ ముచ్చట్లు :** దేవరప్పుల మండల కేంద్రంలోనీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యం మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గత పది సంవత్సరాలుగా సామాన్యులను భయభ్రాంతులకు గురి చేసి ఎంతోమంది అమాయక ప్రజలపై అక్రమ కేసులు పెట్టి రాక్షస ఆనందం పొందారని అన్నారు. ఇప్పటికీ ఈ మండలంలో కొంతమంది బిఆర్ఎస్ నాయకుల ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, నాలుగు రోజుల క్రితం ఇదే మండలంలోని లకావత్ తండాకు చెందిన గిరిజన యువకుడి పై బిఆర్ఎస్ మండల పార్టీ నాయకుడు మరియు అతని అనుచరులు దాడి చేయడం జరిగిందని అన్నారు. ఈ విషయమై బాధితుడు సదర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయమని సంబంధిత అధికారులను కోరగా విచారణ చేపట్టిన పోలీసులు దోషులను పట్టుకునే ప్రయత్నం చేస్తామని అన్నారనీ ఇక్కడ అధికారులపై కూడా దౌర్జన్యం చేస్తున్నారనీ అన్నారు. ఇలాంటి వారి పక్షాన మాజీ మంత్రి నిలబడుతూ వారి అరాచకాలను ప్రోత్సహిస్తూ ఇక్కడ ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారన్నారు మా జోలికి వస్తే ఊరుకోం ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వారికి బుద్ధి చెప్పి ఇక్కడ ప్రజలను మరియు పార్టీ కార్యకర్తలను కాపాడుతామన్నారు ఈ కార్యక్రమంలో పాలకుర్తి బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ ,దేవరుప్పుల మండల యూత్ అధ్యక్షులు పులిగిళ్ల వెంకన్న ,సీనియర్ నాయకులు ,కాసరపు ధర్మారెడ్డి మాజీ మండల అధ్యక్షులు ఉప్పుల సురేష్ బాబు ,దౌపతి నర్సయ్య, బానోతు భాస్కర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బోడ యాకన్న,నునావత్ నర్సింహా,బానోతు మహేందర్,బానోతు శ్రీను ,లోడంగి అశోక్ యాదవ్ ,మాసంపల్లి సాత్విక్ ,బాషిపాక కుమార్, కొంగరి ఉమేష్ ,నాతి పూర్ణ చందర్ పాల్గొన్నారు

## మూడు జిల్లాల్లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

హైదరాబాద్: ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం మూడు జిల్లాల్లో పర్యటించనున్నారు. నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న నరేంద్రరెడ్డి తరఫున ప్రచారం నిర్వహిస్తారు. ఈ రోజు ఉదయం 11 గంటలకు నిజామాబాద్ సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటలకు మంచిర్యాలకు చేరుకుని ప్రచార సభలో ప్రసంగిస్తారు. సాయంత్రం 4 గంటలకు కరీంనగర్ సభలో మాట్లాడతారు. గతంలో ఈ నియోజకవర్గానికి ఎమ్మెల్సీ ఎన్నికల జరిగినప్పుడు కాంగ్రెస్ ప్రతిపక్షంలోఉన్నా జీవన్ రెడ్డి గెలిచారు. ఈ సారి పార్టీ అధికారంలో ఉన్నందున సిట్టింగ్ ఎమ్మెల్సీ స్థానాన్ని గెలిచితీరాలని ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ముఖ్యమంత్రితోపాటు పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, జిల్లాల మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర్ రాజా నర్సింహ, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, జూపల్లి కృష్ణారావు, కొండ సురేఖ, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. సభలకు పట్టభద్రులు భారీగా తరలి రావాలని టీపీసీసీ పిలుపిచ్చింది.కాగా కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికను సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. సిటింగ్ స్థానాన్ని నిలబెట్టుకునేందుకు పార్టీ అభ్యర్థి నరేందర్‌రెడ్డి తరఫున స్వయంగా ప్రచారం చేపట్టనున్నారు. సోమవారం ఒక్కరోజే ఏకంగా మూడు జిల్లాలు పర్యటించి ప్రచార సభల్లో పాల్గొంటున్నారు. ఉదయం హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి ఉదయం 11.30 గంటలకు నిజామాబాద్‌కు చేరుకుని అక్కడి ప్రచార సభలో పాల్గొననున్నారు.అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు మంచిర్యాలకు చేరుకుని అక్కడి ప్రచార సభలో మాట్లాడతారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక
మంగళవారం 25-02- 2024



# సినిమా



## బాబోయ్.. ఇది అరాచకం బ్రో..



ఒకప్పుడు చైల్డ్ ఆర్టిస్టులు.. ఇప్పుడు హీరోహీరోయిన్లుగా మెప్పిస్తున్నారు. బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో తమ నటనతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. అందులో ఎస్తర్ అనిల్ ఒకరు. వెంకటేశ్, మీనా జంటగా నటించిన దృశ్యం సినిమా ఏ రేంజ్ లో హిట్టయ్యిందో చెప్పక్కర్లేదు. ఇందులో వెంకీ చిన్న కూతురిగా కనిపించింది ఎస్తర్ అనిల్. ఈ సినిమాతో దక్షిణాదిలో చాలా ఫేమస్ అయ్యింది. అంతకు ముందు మలయాళంలో పలు చిత్రాల్లో బాలనటిగా కనిపించిన ఈ అమ్మడు.. దృశ్యం సినిమాతో తెలుగులోనూ పాపులర్ అయ్యింది. అప్పట్లో చిన్నారిగా కనిపించిన ఎస్తర్ అనిల్.. ఇప్పుడు మాత్రం గ్లామర్ ఫోజులతో మెంటలెక్కిస్తోంది.ప్రస్తుతం హీరోయిన్ గా అవకాశాల కోసం ఎదురుచూస్తుంది. ఇప్పటికే పలు చిత్రాల్లో హీరోయిన్ గా మెప్పించింది. కానీ సరైన బ్రేక్ మాత్రం రాలేదు. దీంతో ఇండస్ట్రీలో ఈ బ్యూటీ అవకాశాలు అంతగా రావడం లేదు. సౌత్ ఇండస్ట్రీలో కథానాయికగా గుర్తింపు తెచ్చుకోవాలని ట్రై చేస్తుంది. అందుకే వచ్చిన ప్రతి ఆఫర్ వినియోగించుకోవాలని చూస్తుంది. ఇక సోషల్ మీడియాలో ఈ అమ్మడు చేసే అరాచకం గురించి చెప్పక్కర్లేదు.నిత్యం గ్లామర్ ఫోజులతో దిగిన ఫోటోస్ షేర్ చేస్తూ వార్తలలో నిలుస్తుంది. తాజాగా బ్లాక్ డ్రెస్ లో ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోస్ నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. దృశ్యం చిన్నారిని ఇప్పుడు ఇలా చూసి క్రేజీగా కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్. ఎస్తర్ అనిల్ కు ఎక్కువగా మలయాళంలోనే అవకాశాలు వస్తున్నాయి.



## తొక్కే కదా అని లైట్ తీసుకోకండి..



అరటి పండులో ఎన్ని పోషక విలువలు ఉంటాయో మనందరికి తెలిసిందే. అదొక్కటే కాదు ఈ పండు తొక్కలు కూడా ఎన్నో రకాలు పోషకాలు, యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటాయి. రోగనిరోధక శక్తిని పెంచడం, ఒత్తిడిని తగ్గించడం నుండి చర్మాన్ని పునరుజ్జీవింపజేయడం, మొక్కలను ఫలదీకరణం చేయడం వరకు, అరటి తొక్కలను అనేక విధాలుగా తిరిగి ఉపయోగించవచ్చు. ఆరోగ్యకరమైన, మరింత స్థిరమైన జీవనశైలి కోసం ఎన్నో రకాలుగా అరటి తొక్కను వాడొచ్చు. దీన్ని మీ రోజువారి శ్రమను తగ్గించడంలో ఎలా వాడుకోవాలో చూసేయండి..మెగ్నీషియంకు మంచి సోర్స్..


మీకిది వినడానికి వింతగా ఆశ్చర్యంగా అనిపించినప్పటికీ అరటిపండు లాగానే, అరటి తొక్కలు కూడా పోషకాలకు అద్భుతమైన మూలం. ఇవి మొత్తం ఆరోగ్యం శ్రేయస్సును మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఎందుకంటే ఈ తొక్కలలో పొటాషియం, మెగ్నీషియం, ఫైబర్ యాంటీఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి, ఇవి ఆరోగ్యకరమైన గుండెకు, మెరుగైన కండరాల పనితీరుకు, మెగ్నీషియం స్థాయిలను పెంచడానికి మొత్తం రోగనిరోధక శక్తిని మెరుగుపరచడానికి అవసరం. అంతేకాకుండా, అరటి తొక్క పొడిని కలుపుకుని టీ లేదా స్మూతీలు తయారు చేయడం వల్ల మొత్తం జీవక్రియ ఆరోగ్యంగా ఉంటుంది. రోగనిరోధక శక్తిని బలాన్ని మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. అరటి తొక్కలలోని ఫైబర్ మలబద్ధకం నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది.

పోషకాలు ఖర్చు లేకుండా..సూప్‌ల కోసం అరటి తొక్కలను ఉపయోగించుకోవచ్చు. వాటిని ఒక దగ్గర స్టోర్ చేసుకుని వాటిని ఓవెన్, ఎయిర్ ఫ్రైయర్‌లో డీహైడ్రేట్ చేయడం లేదా వాటిని ఎండలో ఆరబెట్టడం చేయాలి. వీటిని తర్వాత పొడిగా చేసుకుంటే మీరు తయారు చేసుకునే స్మూతీలు, సూప్స్ లో వీటిని కూడా ఉపయోగించుకోవచ్చు. ఈ పొడిని జోడించడం వల్ల మీ వంటల్లో సింపుల్ గా పోషకాలు, యాంటీఆక్సిడెంట్లు పెంచుకున్నవారవుతారు.క్యాన్సర్ కారకాలను తగ్గిస్తుంది..అరటి తొక్కలలో పాలీఫెనాల్స్ కెరోటినాయిడ్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు కూడా ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడానికి, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడతాయి.

ఒత్తిడి దూరం..ఈ పౌడర్ ను తరచూ తీసుకోవడం వల్ల ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుంది. ఇది ఆశ్చర్యకరంగా అనిపించవచ్చు. కానీ అరటి తొక్కల సారాలను మీ ఆహారంలో చేర్చుకోవడం మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఒత్తిడి మరియు ఆందోళన ప్రభావాన్ని తగ్గించడంలో సహాయపడుతుందనేది వాస్తవం. ఎందుకంటే అరటి తొక్కలలో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది, ఇది మానసిక స్థితిని నియంత్రించే మరియు విశ్రాంతిని ప్రోత్సహించడంలో సహాయపడే న్యూరోట్రాన్స్మిటర్ అయిన సెరోటోనిన్ ఉత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తుంది.

సంతోషంగా ఉండాలనే కోరిక కలుగుతుంది..వాస్తవానికి, పెరిగిన సెరోటోనిన్ స్థాయిలు ఆనందం, వైద్యం శ్రేయస్సు వంటి ఫీలింగ్స్ ను కూడా మెరుగుపరుస్తాయని అధ్యయనాలు చెప్తున్నాయి. టీలు లేదా సూప్‌ల రూపంలో అరటి తొక్కలను తీసుకోవడం వల్ల సహజంగా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

## 11,000 పెరిగిన బంగారం ధర.. లక్ష దాటనుందా..?



గత సంవత్సరం పెట్టుబడిదారుల జేబులను నింపిన బంగారం.. ఈ సంవత్సరం ప్రారంభంలో కూడా దాని ప్రభావం మరింత కొనసాగించింది. రానున్న రోజుల్లో దేశీయ మార్కెట్లో బంగారం ధరలు లక్ష రూపాయల వరకు వెళ్లినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఇది 10 గ్రాములకు 88,000 దాటింది. ఈ సంవత్సరం మొదటి 54 రోజుల్లో బంగారం పెట్టుబడిదారులకు 11 శాతానికి పైగా లాభాన్ని ఇచ్చింది. ఇప్పటి వరకు అంటే ఈ ఏడాది నుంచి 54 రోజుల్లో తులం బంగారం ధర ఏకంగా రూ. 11 వేలపైగా పెరిగింది. ఇది మరింత పెరుగుతుందని నిపుణులు భావిస్తున్నారు.గత సంవత్సరం బంగారం దాదాపు 30 శాతం రాబడిని ఇచ్చిందని గమనించాలి. ఈ సంవత్సరం దాని ధర మరింత పెరిగింది. కేవలం రెండు నెలల్లోనే 11.20 శాతం పెరిగింది. జనవరి 1న 10 గ్రాముల బంగారం ధర రూ.77,700గా ఉండగా, ఫిబ్రవరి 21 నాటికి అది రూ.88,750కి చేరుకుంది. అంతకుముందు, ఫిబ్రవరి 20న బంగారం ధర రూ. 89,450 వద్ద కొత్త గరిష్ట స్థాయికి చేరుకుంది. గత నాలుగున్నర దశాబ్దాల అంటే 45 సంవత్సరాల డేటాను పరిశీలిస్తే, బంగారం, వెండి 2024 సంవత్సరంలో అత్యధిక వృద్ధిని నమోదు చేశాయి. 2007 ప్రారంభంలో బంగారం దాదాపు 31% పెరిగింది. 1979 సంవత్సరంలో 133 శాతం వేగవంతమైన వృద్ధి నమోదైంది. అదే సమయంలో గత సంవత్సరం బంగారం దాదాపు 30 శాతం పెరిగింది. అంటే జనవరి 2024 నుండి ఇది 35 శాతానికి పైగా పెరిగింది.మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ నివేదిక ప్రకారం.. ప్రపంచ ఉద్రిక్తతల మధ్య పెరుగుతున్న అనిశ్చితి, సుంకాలు విధిస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటన కారణంగా బంగారంలో పెట్టుబడి పెట్టే ఆకర్షణ పెరుగుతోంది. అదనంగా ఈ సంవత్సరం ప్రారంభం నుండి డిమాండ్, సరఫరా పరిస్థితి %ఖు% సెంట్రల్ బ్యాంక్ ఫెడరల్ రిజర్వ్ పాలసీ రేటును తగ్గించే అవకాశం, దీపావళి నుండి రూపాయి మారకం రేటులో మూడు శాతం క్షీణత కూడా బంగారం ధరల హెచ్చుతగ్గులలో గణనీయమైన పాత్ర పోషించాయి.బంగారంలో పెట్టుబడి పెట్టడానికి అనేక రకాల ప్లాట్‌ఫామ్‌లు అందుబాటులో ఉన్నాయని నిపుణులు అంటున్నారు. ఈ పెట్టుబడి ఎంపిక పెట్టుబడిదారుడి ఆర్థిక లక్ష్యాలు, రిస్క్ తీసుకునే సామర్థ్యం, నగదు అవసరాలు, పెట్టుబడి వ్యవధిపై ఆధారపడి ఉంటుంది. పెట్టుబడిదారులు అధిక ద్రవ్యత, వాణిజ్య సౌలభ్యాన్ని కోరుకుంటే బంగారం %జుఖీ%లు మంచివి. ప్రజలు %ూఇ% పెట్టుబడిని ఇష్టపడితే, గోల్డ్ మ్యూచువల్ ఫండ్లు మంచివి. బడ్జెట్‌కు ముందు బంగారం, వెండి ధరలు వేగంగా పెరుగుతున్నాయి. ఇన్వెస్టర్లు, సాధారణ కొనుగోలుదారుల నుంచి డిమాండ్ పెరగడంతో బంగారం ధరలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా అంతర్జాతీయ మార్కెట్‌లో అస్థిరత, అమెరికన్ విధానాల కారణంగా ప్రజలు సురక్షితమైన పెట్టుబడిగా బంగారం కొనుగోలును పెంచుతున్నారు. దీని కారణంగా దాని ధర నిరంతరం పెరుగుతోంది. వడ్డీరేట్లను తగ్గించడంతోపాటు ప్రపంచ మార్కెట్‌లో అనిశ్చితి కొనసాగితే బంగారం, వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, వివాహాలు, పండుగ సీజన్లలో వారి డిమాండ్ ఎక్కువగా ఉండవచ్చు. దీని కారణంగా ధరలు అధిక స్థాయిలో ఉండవచ్చు.

## భారత్‌పై ఓటమితో పాకిస్తాన్‌కు బిగ్ షాక్.

ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో పాకిస్తాన్ ప్రయాణం ముగిసింది. 29 సంవత్సరాల తర్వాత ఐసీసీ టోర్నమెంట్‌ను నిర్వహించే అవకాశం పాకిస్థాన్‌కు లభించింది. కానీ, 5 రోజుల్లోనే టోర్నమెంట్ నుంచి నిష్క్రమించింది. ఆ జట్టు మొదట తమ సొంత మైదానంలో న్యూజిలాండ్ చేతిలో ఓటమిని ఎదుర్కొంది. ఆ తర్వాత తమ చిరకాల ప్రత్యర్థి భారత్ చేతిలో కూడా ఓడిపోయింది. ఈ రెండు ఓటముల తర్వాత, సెమీఫైనల్స్ చేరుకోవాలనే జట్టు ఆశలు కూడా ఆవిరయ్యాయి.భారత జట్టు చేతిలో దారుణమైన ఓటమి తర్వాత, పాకిస్తాన్‌లో చాలా తీవ్రమైన ప్రతిచర్య కనిపిస్తోంది. మాజీ క్రికెటర్ల నుంచి అభిమానుల వరకు అందరూ పాకిస్తాన్ జట్టును విమర్శిస్తున్నారు. ఇది కాకుండా, కోచింగ్ సిబ్బందిపై కూడా అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. జట్టులో ఒకే ఒక స్పిన్నర్‌ను తీసుకున్నాడనే ప్రధాన కోచ్ ఆకిబ్ జావేద్ నిర్ణయాలపై ముఖ్యంగా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత పాకిస్తాన్ కోచింగ్ సిబ్బందిలో మార్పు.. ఇప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత, పాకిస్తాన్ జట్టు మొత్తం కోచింగ్ సపోర్ట్ స్టాఫ్‌ను తొలగించే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. పీటీఐ నివేదిక ప్రకారం, ఛాంపియన్స్ ట్రోఫీలో జట్టు ప్రదర్శనపై కొన్ని తీవ్రమైన ప్రతిచర్యలు వచ్చాయి. తెలుపు, ఎరుపు బంతి ఫార్మాట్లకు ప్రత్యేక కోచ్‌లు ఉంటారా లేదా అనేది బోర్డు ఇంకా నిర్ణయించలేదు. అయితే, ఛాంపియన్స్ ట్రోఫీలో పేలవమైన ప్రదర్శన తర్వాత సహాయక సిబ్బందిని పూర్తిగా మార్చివేస్తారనేది ఖచ్చితంగా చెప్పవచ్చు. అయితే, గత సంవత్సరం నుంచి కోచ్‌లు, సెలెక్టర్లను మార్చిన విధానాన్ని పరిశీలిస్తే, ఈ స్థానాలకు ఇతర అభ్యర్థులను కనుగొనడం చాలా కష్టం అవుతుంది.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA, Printed at Amulya Publications and Printers Graphics, H.No:2-19/1, Thatikayala, Dharmasagar, Hanmakonda, 506151 and Published at H.No:2-19/1, Thatikayala, Dharmasag Hanmakonda, 506151.Editor: BOLLEPAKA RAJESH. RNI:TELTEL/2013/ 88710. Contact: 9493669669. Email: telanganamuchatlu.in@gmail.com.Website : www.telanganamuchatlu.in